TIMES OF VARTHA (06-08-2025)12_times of varha main (13-2).qxd 8/6/2025 9:36 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ బుధవారం, 06 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 08 పేజీలు 08 వెల : 6/-

## 'స్థానికత'పై తీర్పు రిజర్వ్

### నీట్ వ్యవహారంలో సుప్రీం నిర్ణయం



న్యూఢిల్లీ : మెడికల్ సీట్ల వ్యవహారంలో స్థానికత అంశానికి సంబంధించిన అంశంపై దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు వాదనలు ముగించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్టు సీజేఐ ధర్మాసనం వెల్లడించింది. మెడికల్ కోర్సు అడ్మిషన్లకు స్థానికతకు సంబంధించి నీట్‌కు ముందు నాలుగేండ్లు స్థానికంగా చదవాలని నిబంధనలు చేర్చుతూ%ౌ% తెలంగాణ ప్రభుత్వం జీవో 33ని తీసుకొచ్చింది. ఈ జీవోలోని నిబంధన 3 (ఏ) ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొంది. అయితే ఈ జీవోను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌కు చెందిన కల్లూరి అభిరామ్‌తో పాటు మరో 160 మంది రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం%ౌ% 'ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి ప్రభుత్వ గైడ్ లైన్స్ లేవు. మొదట గైడ్‌లైన్స్, రూల్స్ రూపొందించాలి' అని ప్రభుత్వానికి సూచిస్తూ విద్యార్థులకు ఫేవర్‌గా గతేడాది సెప్టెంబర్ 5న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సెప్టెంబర్ 11న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఎస్ ఎల్పీపై మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి నేతత్వంలోని జస్టిస్ కె వినోద్ చంద్రన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. సీజేఐ కోర్టు జాబితాలో మొదటి అంశంగా ప్రారంభమైన ఈ కేసు విచారణ సుదీర్ఘంగా దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది.




## న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా ?

- నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పండి
- హరీశ్‌రావు మాటలపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
"ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్ఎస్‌కు చులకనభావం. చట్టసభలు, న్యాయ స్థానాలంటే గౌరవం లేదు. న్యాయ వ్యవస్థపై నమ్మకమూ లేదు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో నియమించిన జ్యుడీషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయింది. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్డీఎస్ఏ మీద నమ్మకం లేదు. మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసీ ఘోష్ నివేదికనూ అవమానిస్తున్నారా..?" అంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం ఎన్ని అవకతవకలకు పాల్పడింది. ఎన్ని అక్రమాలకు పాల్పడిందో జ్యుడీషియల్ కమిషన్ విచారణలో బయటపడింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు బండారం బట్టబయలైంది. అందుకే తేలు కుట్టిన దొంగలా.. హరీశ్‌రావు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిందని గుర్తు చేశారు. అది రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాసిన రిపోర్టు కాదనే విషయాన్ని హరీశ్‌రావు మరిచిపోయి నట్టున్నారని అభిప్రాయపడ్డారు.

మిగతా 8లో..

## ఇవిఎంలు వద్దు..
# బ్యాలెట్ పేపరే బెస్ట్

- బీహార్ ఎన్నికల నుంచే వాడాలి
- ఎన్నికల హామీలను అమలు చేయని పార్టీలపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ నేతల విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో కెటిఆర్ సారథ్యంలోని ప్రతినిధుల బృందం భేటీ
- కాళేశ్వరం నివేదిక మొత్తం గ్యాసే
- మైకులు కట్ చేయకుండా మాట్లాడనిస్తే అసెంబ్లీలో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటాం
- ఇసితో భేటీ అనంతరం కెటిఆర్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
బ్యాలెట్ పద్ధతిలోనే అన్ని ఎన్నికలను నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను కోరామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు. అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలు ఇవిఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేసి తిరిగి పేపర్ బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతిని గుర్తు చేశామన్నారు. అమెరికా, యుకె, జర్మనీ, ఇటలీతో పాటు ఇంకా చాలా దేశాలు ఇవిఎంలతో కొన్ని ప్రయోగాలు చేసి, ఆ తరువాత ప్రజలకు అనుమానాలు రావడంతో ఓటింగ్ మెషిన్లను వద్దనుకుని తిరిగి పేపర్ బ్యాలెట్‌కే వెళ్లాయని తెలిపారు. నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికలతోనే పేపర్ బ్యాలెట్‌ను ప్రవేశపెట్టి, ఆ తర్వాత వచ్చే పార్లమెంట్ సాధారణ ఎన్నికలను కచ్చితంగా పేపర్ బ్యాలెట్‌తో నిర్వహించాలని నిర్వహించాలని ఇసిఐకి స్పష్టం చేశామన్నారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సంస్కరణలు, ప్రతిపాదనలు, ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చించాలన్న భారత ఎన్నికల కమిషన్ ఆహ్వానం మేరకు వారితో సమావేశమయ్యామని చెప్పారు.

మిగతా 8లో..

## ఎన్‌హెచ్65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

- మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఆరు వరుసల రహదారి
- సర్వీస్ రోడ్డు నిర్మాణానికి అంగీకారం
- ప్రతిపాదనలు పంపిస్తే ఈ నెలలోనే అనుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘంగా సమావేశమై చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపిలు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డిలు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న పలు రహదారులకు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వినతిప త్రం అందించారు. కేంద్రమంత్రి గడ్కరీతో సమావేశం పై మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప్పల్ ఫ్లైఓర్ పనులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, వీటితో రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల అందించేందుకు హ్యామ్ విధానంలో ఇప్పటికే రోడ్లను ఎంపిక చేశామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు స ర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. డెత్ రోడ్డుగా పిలిచే హైదరాబాద్- టు విజయవాడ రహదారిపై (ఎన్‌హెచ్-65) జూ లై 27 న జరిగిన ప్రమాదంలో ఏపికి చెందిన ఇద్దరు డిఎస్పీల మృతి చెందిన విషయాన్ని గడ్కరీ దృష్టికి మంత్రి కోమటిరెడ్డి తీసుకెళ్లారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా గడ్కరీ స్పందించారు. ఆగష్టు 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్‌లో ఎన్‌హెచ్-65 విస్తరణకు ఆమోదిస్తామని త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని గడ్కరీ హామీనిచ్చారు.

### ఆరు వరుసల రహదారిగా రీజనల్ రింగ్‌రోడ్డు

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేసిన విషయాన్ని గడ్కరీతో మంత్రి కో మటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా ప నులు ప్రారంభించాలని గడ్కరీని మంత్రి కోరారు. 4 వ రుసలుగా నిర్మించాలనుకున్న రీజనల్ రింగ్‌రోడ్డు ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 6 వరుసలు గా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు మాడిఫై చేస్తున్నామని, టెండర్లను సైతం అందుకు అనుగుణంగా ఫైనలైజ్ చేస్తమని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఇండస్ట్రీయల్ కారిడార్‌గా రూపుదిద్దుకొనున్న నేపథ్యంలో వేగంగా పనులు చేపడితే అనుకున్న వ్యయంలోనే భూసేకరణ పూర్తవుతుందని, ఆలస్యం జరిగితే భూ సేకరణకు ధరలు పెరి గి ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వివరించారు. మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన గడ్కరీ అలైన్‌మెంట్ ప్రపోజల్స్ పంపితే, అనుకున్న దానికన్నా ముందే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారు.

### ఎల్‌బినగర్-మల్కాపూర్ ఎలివేటెడ్ కారిడార్‌గా

చింతల్‌కుంట చెక్‌పోస్ట్ నుంచి హయత్‌నగర్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు దాదాపు 5 ట కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించడంతో పాటు నాగ్‌పూర్‌లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌గా నిర్మాణం చేపట్టాలని కేంద్రతమంత్రి గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి గడ్కరీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హైదరాబాద్ -టు శ్రీశైలం రహదారి టైగర్ రిజర్వ్ నుంచి వెళ్తున్న ప్రాం తాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా గుర్తించాలని మంత్రి కో మటిరెడ్డి విజ్ఞాపనకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ఆమో దం తెలిపారు.

మిగతా 8లో..

## నేడు ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా



- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం ఆందోళన
- పాల్గొననున్న రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఖర్గే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 51వ సారి ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన బయల్దేరారు. మూడ్రోజులపాటు అక్కడే ఉండనున్నట్టు తెలిసింది. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదానికి పంపిన విషయం తెలిసిందే. ఆ బిల్లులను ఆమోదించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు(బుధవారం)ధర్నా నిర్వహించనున్నారు. ధర్నాలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జునఖర్గే, తెలంగాణ కాం గ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొననున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల నుంచి ముఖ్యనాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు ఢిల్లీకి చేరుకున్నారు. 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి బిల్లులను ఆమోదించాలని వినతిపత్రం ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇదిలా ఉండగా, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన బిల్లులను చర్చించి, ఆమోదించాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 06-08-2025



## లచ్చమ్మ గూడెం గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ప్రారంభించిన

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



టైమ్స్ ఆఫ్ వార్తా - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని లచ్చమ్మ గూడెం,గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన 33/11, సబ్ స్టేషన్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఎక్కడ కూడా విద్యుత్ శక్తి ఇబ్బందులు ఉండకుండా అవసరం ఉన్నన్ని సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని,విద్యుత్ వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లో వోల్టేజ్ లేకుండా పూర్తిగా అభివృద్ధి చేస్తామని పత్రికాముఖంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.


# సూర్యాపేట జిల్లా జడ్పీపీఠంపై దామన్న వారసుడు ఆసక్తి!

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీల స్థానిక నాయకత్వం ఎదురు చూస్తున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలవుతున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై ఆసక్తికర ఊహాగానాలు తెరమీదకి వస్తున్నాయి, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీలు ద్వితీయ శ్రేణి నాయకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిర్వహించబోతుంది అనే ఒక సాంకేతాలను స్థానిక నాయకత్వంలో ఒక కొత్త ఉత్సాహాన్ని నెలకొల్పింది అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ మంత్రివర్యులు రారెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు యువ నాయకుడు రా రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చూపు సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ వైపు మళ్ళిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి అతి స్వల్ప తేడాతో ఓటమిపాలవడం జరిగింది అప్పటినుంచి సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం స్థాయిలో కార్యకర్తలకు అండగా ఉంటూ వస్తున్నారు.రారెడ్డి దామోదర్ రెడ్డి వారి బాటలోనే గత కొంతకాలంగా వారి రాజకీయ వారసుడు రాండ్డి సర్వోత్తమ్ రెడ్డి మరియు కొప్పుల వేనారెడ్డి విస్తృతంగా కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపే విధంగా వారి యొక్క పనితీరును కనబరుస్తూ కార్యకర్తలకు వారు నిత్యం అందుబాటులో ఉంటూ వారంలో నాలుగైదు రోజులు నియోజకవర్గంలోనే సమయాన్ని కేటాయిస్తూ వారి సమస్యలను అక్కడికి అక్కడే అధికారులతో మాట్లాడి వారి సమస్యల్ని పరిష్కరిస్తూ మునుపు ఎన్నడు లేనటువంటి ఒక కొత్త తరహా రాజకీయాలను రుచి చూపిస్తున్నారు ఇదంతా చూపిస్తున్నటువంటి దామన్న అభిమానులు ఈసారి మా యువ నాయ కుడు తప్పకుండా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం లోని ఏదో ఒక మండలంలో జెడ్పిటిసి గా పోటీ చేసి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండాలని అభిప్రాయం పడుతున్నారు తుంగతుర్తి నియోజకవర్గం వారి సొంత నియోజకవర్గ ఇక్కడ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి ఆస్తులు అదే విధంగా ఇల్లు ఉన్నాయి. ఇటీవల కాలంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తుంగతుర్తి లోనే తన నివాసలను బాగు చేసి అందులో నిత్యం కార్యకర్తల ను జనాలను కలుస్తున్నారు. అదేవిధంగా వారంలో రెండు మూడు రోజులు పాటు తుంగతుర్తిలో కూడా సమయాన్ని కేటాయించడం అక్కడ కార్యకర్తలకు కూడా ఆయన హాజరు కావడం ఇదంతా కూడా తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ రాజకీయంలో ఒక ఆసక్తికర చర్చకు దారితీస్తుంది. తుంగతుర్తి నియోజకవర్గం లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఎక్కువ





సమయాన్ని కేటాయించడం దామన్న అభిమానులు ఒక కొత్త నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఈసారి తమ నాయకుడు వారసుడు కచ్చితంగా జిల్లా పరిషత్ చైర్మన్ గా చేయాలనే అనేక పట్టుదలతో ఉన్నారని తెలుస్తుంది. అందులో భాగంగానే ఇప్పటికే దామన్న సమయపరుస్తున్నారు. సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఈసారి సర్వోత్తమ్ రెడ్డిని తప్పకుండా చైర్మన్ చేసి దామన్నకు కానుక ఇవ్వాలని దావన్న అభిమానులు చేస్తున్నారని వినికిడి చూడాలి చూడాలి మరి ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఎలా ఉంటాయని ప్రకటించాక ఎన్నికలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## మృతుని కుటుంబానికి రూ .5000 ఆర్థిక సాయం అందజేత

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన తడకమళ్ళ రాములమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ మూడు సంవత్సరాల క్రితం చెందగా ఇటీవల ఆమె భర్త తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు గోపగాని రమేష్, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ళ రవికుమార్, బొంకూరీ శ్యాంసుందర్, తడకమళ్ళ భిక్షం, బొంకూరీ మల్లేష్ , గోపాగని వెంకన్న, కొండగడుపుల శ్రీకాంత్, బొంకూరి శ్రీను, పోలెపాక రాజేష్, పోడేటి లతిప్, కడియం గోపి, కొండగడుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### పెండింగ్లో ఉన్న ఫీజు రీయిమెంట్స్ బకాయిలను విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

విద్యాశాఖ మంత్రి నియమించాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నారాయణపురం మోడల్ స్కూల్ నూతన కళాశాల కమిటి ఎన్నిక, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ప్రభుత్వం ముందడుగు వేయలేకుండా పోతుందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగానే మిగిలిపోయింది విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా సోయిలేకుండా కాలం గడుపుతున్నారు. ఒకపక్క అకడమిక్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి, కనీసం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు అందరిని పరిస్థితి నెలకొందని వారు తెలియజేశారు. గురుకులలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో చదువులని విద్యార్థులు కొనసాగిస్తున్నారు, ఈ సంవత్సరం సగానికి సగం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో మూసి వేయడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని నీతి మాటలు చెప్తుంది కానీ వాగ్దానం అమలు చేయడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రతి శాఖ మంత్రిని నియమిచ్చిన ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రి లేక పోవడాన్ని ఏ విధంగా చూడవచ్చు స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉంచుకొని విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం



వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అవుతూ ఉన్నారు. ఇప్పటికీ విద్యాశాఖ పైన ఉన్నతాధికారులతో సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని వారు అన్నారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యల పైన స్పందించి పరిష్కరించాలని కోరుతున్నామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ మండల కార్యదర్శి దొంతగొని అమరేందర్ .నూతన కళాశాల కమిటీ అధ్యక్షకార్యదర్శులు రేష్మ ,జూనియర్, మహర్షి, బి శివ చరణ్, శ్రావణ్ నాయక్ ,అంకిత, సోనీ ,ఎన్నికయ్యారు నాయకులు వరుణ్ అరవింద్ వేణు తదితరులు పాల్గొన్నారు....

## నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించి, పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. 10వ తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత వాటా దక్కాలి

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా తగ్గాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు సమస్త నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఈ నెల ఏడవ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలభారత 10 వ జాతీయ ఓబిసి మహాసభ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు దేశవ్యాప్తంగా తక్షణమే బీసీ కులగనన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42% బీసీల రిజర్వేషన్లు బిల్లును తక్షణమే 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆగస్టు ఏడవ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిలభారత పదవ జాతీయ ఓబిసి మహాసభను ఏర్పాటు చేశామని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు గజం శ్రీకాంత్ జోకు చిరంజీవి రావిరాల లోకేష్ కర్నాటి యాదగిరి వంగూరి



సాయి జోకు శ్రీకాంత్ నడికుడి నాగరాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీపై సిఐటియు దుష్ప్రచారం

### యువ కార్మికులను కించపరుస్తున్న సిఐటియు నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) నకు వస్తున్న గుర్తింపును జీవించుకోలేకపోతున్న సిఐటియు నాయకులు యూనియన్ పై దుష్ప్రచారం నిర్వహిస్తున్నారని, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు తెలిపారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటియుసి ఎన్నికల్లో కార్మికులు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతుంటే జీర్ణించుకోలేని సిఐటియు నాయకులు సంఘంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సీఎండి స్థాయి మొదటి స్ట్రక్చరల్ సమావేశంలోనే కార్మికుల సొంతింటి పథకం, పెర్క్ పై ఐటి మాఫీ పై యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని, కానీ కమిటీ వేసి విధి విధానాలు పరిశీలిస్తున్నామన్నారు. ఇటీవలనే యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి సీఎండి ని కలిసి, కమిటీ కాలయాపన జరుగుతుందని, ఒప్పందంలోని అంశాలను త్వరగా పరిష్కరించాలని కోరగా, కమిటీ నిర్ణయం తుది దశకు చేరుకుందని త్వరలోనే పరిష్కరించబడతాయని సీఎండి చెప్పారని తెలిపారు. గతంలో ఏనాడు గనులపై కనబడని సిఐటియు నాయకులు గత పది సంవత్సరాలుగా లాభాల వాటాను దసరా, దీపావళికి ఇచ్చినప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా స్ట్రక్చరల్ కమిటీలు వేయకపోతే అడగడం చేతకాక నేడు ఏఐటీయూసీ ని విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. సేఫ్టీ కమిటీలో అనుభవిజ్ఞులు లేరని అందుకే ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐటియు నాయకులు ఆరోపిస్తున్నారని, తాము యువతకు అవకాశం ఇచ్చామని, నేటితరం సింగరేణి యువ కార్మికుల్లో అంతా చదువుకున్న విజ్ఞులే ఉన్నారని, కానీ సిఐటియు నాయకులకు యువత కమిటీలో ఉండొద్దన్నట్లుగా, కించపరిచేలా అనుభవం లేదని మాట్లాడుతున్నారని ఆరోపించారు. సిఐటియు నాయకులు ఒక్కసారి గనుల వద్దకు వచ్చి కమిటీల పనితీరును తెలుసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో మైనింగ్ స్టాఫ్ సోదరులకు సూటబుల్ జాబ్ ఇవ్వలేదని, స్ట్రక్చరల్ సమావేశంలో ఒప్పుకున్న ఎందుకు ఇవ్వలేదని యాజమాన్యాన్ని తాము నిలదీస్తామని, ఒప్పిస్తామని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఏది చేసిన గుర్తింపు కార్మిక సంఘంగా తామే చేస్తామని, ప్రతిపక్ష సంఘాలుగా వారు కేవలం షోలు మాత్రమే చేస్తారని ఎద్దేవా చేశారు. తాము గుర్తింపు సంఘమైన, ప్రతిపక్ష సంఘమైన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేసి సాధిస్తామని స్పష్టం చేశారు. అంతేకానీ దీపావళి వస్తుందని, చందాలు అడుక్కునే సమయం దగ్గరికి వచ్చిందని, గుర్తింపు సంఘాన్ని విమర్శిస్తే తాము కార్మికులలో పనిచేస్తున్నామని ఎక్కువ చందాలు వసూలు చేయవచ్చునని, నిజాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్టు ప్రకటనలు ఇచ్చి, ఏఐటియుసి మీద బురద జల్లే ప్రయత్నం చేస్తే సిఐటియు కు కార్మికుల్లో ఉనికే లేకుండా పోతుందన్నారు. ఇకనైనా సిఐటియు నాయకులు అబద్ధపు ప్రకటనలు మానుకొని, కార్మికుల సమస్యల కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# దాడి కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

**శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మండలంలోని గద్దెరాగడి లోని భవాని రెస్టారెంట్ వద్ద యువకుడి పై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసు వివరాలు వెల్లడించారు. ఆగస్టు 3న గద్దెరాగడి కి చెందిన ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ గద్దెరాగడిలోని భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్లగా, అక్కడ ఉన్న పంగ శ్రీధర్ అనే వ్యక్తి తనకు మద్యం ఇప్పించాలని కోరాడు. అందుకు హరీష్ నిరాకరించడంతో పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కొదురుపాక తిరుపతి లతో కలిసి హరీష్ పై దాడికి పాల్పడ్డారు. హరీష్ ను చేతులతో కాళ్లతో తీవ్రంగా కొట్టి, ప్రాణహాని తలపెడతామని బెదిరించారు. ఈమేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టడం జరిగిందని, ఈ కేసులో పాత నేర చరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ అలియాస్ బొక్కలగుట్ట శ్రీధర్ ను మంగళవారం అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరచామన్నారు. పంగ శ్రీధర్ అలియాస్ బొక్కలగుట్ట శ్రీధర్ అనే వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు కాగా, అతనిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ సైతం ఓపెన్ చేయడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న మిగితా ఇద్దరు నిందితులైన కురుమ మహేందర్, కొదురుపాక తిరుపతి ల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

ఎవరైనా చట్టాన్ని తమ చేతులకు తీసుకొని శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ, ప్రజలను ఇబ్బందుల గురి చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. పాత నేరస్తులపై రౌడీ షీటర్ల పై గట్టి నిఘా ఉంచామని నడవడికలను కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై కేసు నమోదు

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం తనిఖీలలో భాగంగా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేసిన మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, డీజిల్ బంక్ వారు ఫామ్ - బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని, తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడారం ఫ్లైఓవర్ వంతెన పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కూనారపు వంశీ (32) మృతి చెందాడు. మృతుని భార్య కూనారపు స్వాతి తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా డోర్నకల్ కు చెందిన కునారపు వంశీ తన అత్తమ్మ ఊరైన ఐబి తాండూర్ కు తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో, పట్టణంలోని మేడారం ఫ్లైఓవర్ వంతెన పై తన ద్విచక్ర వాహనానికి పక్కకు ఆపి ఉండగా, మంచిర్యాల వైపు వేగంగా వెళ్తున్న లారీ డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి, వంశీ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో వంశీకి తీవ్ర గాయాలు కావడంతో అతనిని వెంటనే మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా, పరీక్షించిన వైద్యులు వంశీ అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. కాగా మృతునికి భార్య స్వాతి, ఐదు నెలల బాబు కలరు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆర్పిఐ(ఏ) పోటీ

**అర్పిఐ(ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తింపు పొందిన అన్ని పార్టీలతో సమానంగా ఆర్పిఐ(ఏ) పోటీలో ఉంటుందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ తెలిపారు. మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ, పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, సింగరేణి బొగ్గు గనులు మూతపడడంతో నిరుద్యోగ సమస్య ఏర్పడి పట్టణ ప్రజలు వేరే పట్టణ ప్రాంతాలకు జీవన ఉపాధి కోసం వలసలు పోతున్నారని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యే లు పెద్దపల్లి ఎంపీ అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు అని, వారందరూ కలిసి కృషి చేసి సింగరేణిలో నూతన బొగ్గు గనులను తిరిగి ప్రారంభించి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచాలన్నారు. అదేవిధంగా పట్టణంలో లెదర్ ఫ్యాక్టరీ ప్రారంభంలోనే అంతమైందని దానిని పునః ప్రారంభిస్తే ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని, నియోజకవర్గంలో 40 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, లెదర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగిన, ఇంతవరకు ఆ దిశగా ఒక్క అడుగు పడలేదని ఆరోపించారు. పట్టణంలో పలు భూగర్భ గనులు ఏర్పాటు చేస్తే, పట్టణానికి మరల పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహమత్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్, నాయకులు కన్నూరి కృష్ణ, దర్శనాల వెంకటస్వామి, దుర్గం చరణ్, జాడి రాజయ్య, కుమ్మరి శంకర్, దుగుట కిష్టయ్య, దుర్గం పవన్, జాడి పోచం, దుర్గం శంకర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరమ్మత్తులు అవసరం కలిగిన పాఠశాల భవనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో రామ్ నగర్ లో గతంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైనందున, స్థానిక విద్యార్థులకు విద్యను అందించేందుకు నూతనంగా పాఠశాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నానో యూరియా, డిఏపి లతో అధిక ప్రయోజనాలు

**సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రైతులకు నానో యూరియా, నానో డీఏపీలతో అధిక ప్రయోజనాలు కలుగుతాయని సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్ తెలిపారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ, ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని శెట్టి రాయమల్లు పత్తి క్షేత్రంలో నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల పిచికారి మీద డ్రోన్ పరికరంతో క్షేత్ర ప్రదర్శన, అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్ మాట్లాడుతూ, రైతులకు నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం, లాభాల గురించి వివరించారు. నానో ఎరువులు వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకతను, నాణ్యతను మెరుగుపరుస్తుందని, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, గాలి, నీటి కాలుష్యం తగ్గిస్తుందని తెలిపారు. నానో ఎరువులను బయోస్టిమ్యులెంట్స్, ఇతర వ్యవసాయ రసాయనాలతో కలపవచ్చునన్నారు. నానో డిఏపి ద్రావణంతో విత్తన శుద్ధి వల్ల మెరుగైన అంకురోత్పత్తికి, విస్తృతమైన వేరు పెరుగుదలకు దారితీస్తుందని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తుందని, నిల్వ చేయడం, రవాణా చేయడం సులభమవుతుంది వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైభవంగా గాజుల కుంకుమార్చన..



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయంలోని మహంకాళి దేవాలయంలో శ్రావణ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహించిన అమ్మవారికి గాజుల మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా గాజుల కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ, పట్టణంలో శ్రావణ ఏకాదశి పురస్కరించుకొని మహిళలు గాజుల మహోత్సవం కుంకుమార్చన సౌభాగ్య వృద్ధికై, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరి, అందరూ బాగుండాలని ఈ గాజుల మహోత్సవం పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజ చేయడం వలన సకల అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగి ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సుమారు వెయ్యి మంది గాజుల పూజ మహోత్సవంలో పాల్గొని, పూజా అనంతరం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు జనగామ రాజేశ్వరి, దుర్గం సరిత, ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, భీమన్న, కాడపాక మహేందర్ దాతలు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణ 2వ జోన్ కు చెందిన శనిగారపు కార్తీక్ తన భార్య రావడం లేదనే మనస్థాపంతో తన ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని అన్న శనిగారపు సాగర్ తెలిపిన వివరాల ప్రకారం, కార్తీక్ కు 2018లో హనుమకొండకు చెందిన లాస్యతో వివాహం జరుగగా, వారికి కుమారుడు ఆర్యన్(7) కుమార్తె ఆరాధ్య (5) సంవత్సరాల ఇరువురు సంతానం కలరు. గత నెల రోజుల క్రితం వారి ఇరువురి భార్యాభర్తల గొడవలు జరుగగా కార్తీక్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయి, నెల రోజుల నుండి ఆమె తల్లి గారి ఇంట్లోనే ఉంటుంది. దాంతో తీవ్ర మనస్తాపం చెందిన కార్తీక్ ప్రతిరోజు ఆమె గురించి బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో సోమవారం సైతం తన భార్య రావడం లేదని తన కుటుంబ సభ్యులతో చెప్పుకొని బాధపడి, తీవ్ర ఆవేదనకు లోనై ఇంట్లోకి వెళ్లి, తలుపులు పెట్టుకున్నాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మంగళవారం మృతుని అన్న సాగర్, అతని భార్య నిత్య లు ఇంట్లోకి వెళ్లి డోర్ తీసి చూడగా, కార్తీక్ ఇంట్లోని ఫ్యాన్ కు ఉరివేసుకొని, చనిపోయి ఉన్నాడు. ఈ మేరకు మృతుని అన్న సాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఏఎస్ఐ మాజీద్ ఖాన్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

TIMES OF VARTHA (06-08-2025)12_times of varha main (13-2).qxd 8/6/2025 9:36 AM Page 4



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్ తో కలిసి సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి, ప్రజలతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో పొందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృశ్య వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమయపాలన పాటించాలని సూచించారు. మండలంలోని మల్లిడి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం నిర్వహణను పరిశీలించారు. మొక్కల నిర్వహణ సక్రమంగా లేనందున పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సరీలో మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బ ందీగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరామర్శించిన లాభనా సమాజ్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని కొత్తబాది తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, ఉత్నూర్ సొసైటీ డైరెక్టర్, ఏఐబీఎస్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ రావుల తల్లి గుజ్రి బాయి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర లాభనా సమాజ్ అధ్యక్షుడు బస్సి తాన్‌సింగ్ నాయక్, జిల్లా లాభనా అధ్యక్షుడు బంతి లాల్, లాభనా మండల యూత్ అధ్యక్షుడు బస్సి నర్సింగ్, దుర్గం మాజీ ఉప సర్పంచ్ సంక్రం నాయక్, ధనరాజ్, హరి, మిత్యా, మాను, దేవి, బస్సి, సజ్జ తదితరులు వారి కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.

## ఎక్కకుంట తాండలో ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని మారుమూల గిరిజన గ్రామం అయిన ఎక్కకుంట తాండలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందస్తు ఆరోగ్య పరిరక్షణ చర్యలలో భాగంగా, గ్రామస్తులకు వారి ఇంటి వద్దకే అత్యవసర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి డాక్టర్ మొహమ్మద్ ఇస్తియానాథ్, డాక్టర్ గౌతమి నేతృత్వం వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇస్తియానాథ్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్రబలుతున్న వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామస్తులకు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేశాము," అని తెలిపారు. డాక్టర్ గౌతమి మాట్లాడుతూ, "శిబిరానికి వచ్చిన వారిలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని పరీక్షించడంతో పాటు, సుమారు 20 మందికి పచ్చ కామెర్ల పరీక్షలు కూడా నిర్వహించామని తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన వారందరికీ మందులను ఉచితంగా పంపిణీ చేశాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఎంఎల్‌హెచ్‌పి సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు, మరియు అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్జల్ తాండలో ఘనంగా ఖేల్ ఖుద్ నృత్యం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని గుర్జల్ తాండలో శ్రావణమాసం సందర్భంగా గుర్జాల తాండ తిప్పారం తండా గ్రామస్తులు కలిసి మంగళవారం నాడు ఖేల్ ఖుద్ నృత్యాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇది తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం అని, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఈ ఆటను ఆడటం తమకు ఆనవాయితీ అని తెలిపారు. ఈ సంప్రదాయంలో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొని లాభనా సాంప్రదాయ నృత్యాలు చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ వేడుక నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఖేల్ ఖుద్ నృత్యం గ్రామస్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాతిరామ్ నాయక్, దశరత్ నాయక్, ప్రహ్లాద్ నాయక్, గంగారం నాయక్, పెల్య సాయిమాల్, సరిచంద్, బిషన్ నాయక్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూర్లో బిజెపి బూత్ సంపర్క్ అభియాన్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు జిల్లాఅధ్యక్షులు ఆదేశానుసారం,స్థానిక సంస్థల ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలో భాగంగా మంగళవారం బూత్ సంపర్క్ అభియాన్ మహోత్సవం లో బంగంగా రుద్రూర్ మండలం లోని రుద్రూర్ గ్రామం లో అన్ని బూతులలోఇంటి ఇంటి విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గడప గడప కి వెళ్లి విస్తృతస్థాయి ప్రచారం చేయడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెలి ప్రకాష్ పటేల్ ,జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ తృప్తి శివప్రసాద్ , సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్ , రుద్రూర్ మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ, మండల కోశాధికారి కటిక రామ్ రాజ్ , ప్రధాన కార్యదర్శి గజేందర్, మండలం ఉపాధ్యక్షులు రేపల్లె సాయి ప్రసాద్, బేగరి వినోద్ కుమార్, ఓదెల సతీష్ పవర్, జీలకర్ర విజయ్, మండల సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, నా రోజు శ్రీనివాస్, కుర్లెపుగంగాధర్,సాయిబ్రవ్, మండల సీనియర్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

## బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే ప్రోగ్రాం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిక్కనూరులో డాక్టర్ , హేమీమా ఆధ్వర్యంలో ఆశా డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుక్త వయసులో వచ్చే రక్తహీనత , మరియు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది. ఈనెల 11-8-2025 సోమవారం రోజు ,నేషనల్ డివార్మింగ్ డే నిర్వహించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది .కాబట్టి అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేటు పాఠశాలలలో, జూనియర్ కాలేజీలలో ఒకటవ సంవత్సర నుండి 19వ సంవత్సరమున్న పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇవ్వాల్సిందిగా తెలిపారు .18-8-2025 రోజు మాప్ డే నిర్వహించి మాత్రలు అందని పిల్లలకు ఆరోజు టాబ్లెట్లు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏ,ఎన్ఎంలు,ఆశలు ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, విద్యా సంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యత గల నివాస వాతావరణాన్ని కల్పించేందుకు పర్యవేక్షక అధికారులను నియమించి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాల పర్యవేక్షక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం గిరిజన సంక్షేమ పాఠశాలలు, విద్యా సంస్థలలో సురక్షితమైన నివాస వాతావరణాన్ని కల్పించేందుకు నియమించబడిన గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాల పర్యవేక్షక అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థుల శ్రేయస్సు నిర్ధారించుకోవాలని, మార్గదర్శకాలను పాటించి వారాంతపు తనిఖీ నివేదికను సమర్పించాలని తెలిపారు. ఆయా పాఠశాలలలో తరగతి గదులు, వసతి గృహాలు, పారిశుధ్యం, భోజనం నాణ్యత అంశాలను పరిశీలించాలని, పరిసర ప్రాంతాలలో క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, తరగతి గదులలో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటి ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరచాలని, ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మూత్రశాలలు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంటశాలలో నిత్యవసరాలను క్రమ పద్ధతిలో భద్రపరచాలని, విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. వంట చేసేవారు శుభ్రత పాటించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఆహారం వడ్డించే ముందు ఉపాధ్యాయులు, ఆహార భద్రత కమిటీ సభ్యులు అట్టి ఆహారాన్ని రుచి చూడాలని, రికార్డు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల కార్యకలాపాలను మహిళలు మాత్రమే పర్యవేక్షించాలని, వసతి గృహాలలో బాలికల పర్యవేక్షణ కొరకు మహిళా సంక్షేమ అధికారులను నియమించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కనీసం నెలకు ఒకసారి వసతి గృహాన్ని సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక అధికారులు, సంబంధిత అధికారులున్నారు.

## సబ్ కలెక్టర్, డీఎస్పీ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణ కేంద్రంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించే సబ్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, రూ.54 లక్షలతో డి.ఎస్.పి కార్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .కార్యాలయాల నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టరుతో వివరాలు తెలుసుకొని నాణ్యత లోపం లేకుండానిర్మించాలని సూచించారు.ఈకార్యక్రమంలో బాన్సువాడ డి.ఎస్.పి విఠల్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి ,బాన్సువాడ పట్టణ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

## బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో సంపర్కు అభ్యాన్ మహోత్సవం.

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలో మహా సంపర్క్ అభియాన్ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కడం జరిగింది తీరా ఈరోజు ముఖ్యమంత్రి నన్ను కోసుకొని తిన్న డబ్బులు లేవు అనడం సిగ్గుచేటు. గత ప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని చెప్పి న హామీలు సాధ్యం కావని తెలిసి, దొంగ హామీలు ఇస్తూ ఎలాగైనా అధికారం కావాలని దాహంతో అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రప్రభుత్వంచేసినటువంటి పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఈదేశంకోసం పేదప్రజలఅభ్యున్నతి కోసంపని చేస్తుందని తెలంగాణలోనూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్నిఎన్నుకుంటేనిస్వార్ధమైన ప్రజాసేవ జరుగుతుందని వివరించడంజరిగింది. ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పైడిమల్లక్ష్మీనారాయణ, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చీదరు సాయిలు.మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి అందే ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు, మండల ఉపాధ్యక్షులు గురుకుల అనిల్, కొండని గంగారం ,తోట శంకర్,గజ్జలమహేష్ ,తదితరులు, పాల్గొన్నారు

# గాంధారిలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**బొలెరో వాహనం సీజ్**

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి



పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠా గుట్టును గాంధారి పోలీసులు రట్టు చేశారు. మండలంలోని గౌరారం గ్రామంలో బొలెరో వాహనంలో తరలిస్తున్న 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ. ఆంజనేయులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే... ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న సమాచారంతో పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో, గౌరారం గ్రామంలో TS 16UB 4583 నెంబర్ గల బొలెరో వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి, వాహనాన్ని అడ్డగించారు.తనిఖీ చేయగా వాహనంలో 32 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం ఉన్నట్లు తేలింది. వాహనాన్ని నడుపుతున్న కోటగిరి గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమేర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, బాన్సువాడ మండలం, తాడ్కోల్ గ్రామానికి చెందిన అందె మనోహర్ ఈ అక్రమ రవాణా వెనుక సూత్రధారి అని తేలింది. ఇతను చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి, ఉమేర్ ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మనోహర్ ను కూడా అదుపులోకి తీసుకున్నామని ఎస్.ఐ. పేర్కొన్నారు.పట్టుబడిన 32 క్వింటాళ్ల బియ్యాన్ని, రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా ప్రభుత్వ ఉచిత బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.

TIMES OF VARTHA (06-08-2025)12_times of varha main (13-2).qxd 8/6/2025 9:36 AM Page 5



# ప్రజలను మరోసారి మోసం చేయాలనే వంచనతో కాంగ్రెస్ యాత్ర

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయాలనే వంచనతో కాంగ్రెస్ పార్టీ ఈ యాత్రను చేపట్టిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ నాంపల్లి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలనే వంచనతో కాంగ్రెస్ యాత్ర చేపట్టిందని అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన జానహిత పాదయాత్రలో జనాలు కరువై జనరహిత పాదయాత్రగా మారిందని ఏద్దేవా చేసారు. గ్రామాలలో కాంగ్రెస్ ను ఎవరు నమ్మే పరిస్థితి లేక యాత్రకు డబ్బులు ఇచ్చి జనసమీకరణ చేసారని, స్వయంగా పీసీసీ అగ్రనాయకుడు డబ్బులు పంపినాము నియోజకవర్గలలో జనసమీకరణ చేయాలనీ ఆదేశించి యాత్రను అపహాస్యం చేసారన్నారు. తెలంగాణ ప్రజలకు ఏమి ఒరగబెట్టారని కాంగ్రెస్ పాదయాత్ర చేస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. మహిళలకు 2500,తులం బంగారం, చదువుకునే ఆడబిడ్డలకు స్కూటీలు, అవ్వ, తాతలకు 4 వేల పెన్షన్ ఇచ్చారని చేస్తున్నారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్య భరోసా 5 లక్షలు కల్పించారని చేస్తున్నారా, ఎవరి కోసం చేస్తున్నారు, ప్రభుత్వం వల్ల ఏమి ఒరిగిందని చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలలో అమలు చేసింది సూన్యం అని ఏ మొఖం పెట్టుకొని తిరుగుతున్నారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అధిక వాటతో ఇస్తున్న సన్నబియ్యం మేము ఇస్తున్నామని చెప్పడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లలో అధిక శాతం వాటా కూడా కేంద్రానిదే అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నియోజకవర్గల అభివృద్ధికి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేని కాంగ్రెస్ యాత్ర పేరుతో పబ్బం గడపడానికి సిగ్గు ఉండాలన్నారు. 20 నెలల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పై చర్చించడానికి కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే చర్చకు రావాలని అని సవాల్ విసిరారు. బీసీ కులగణనకు కేంద్రం అడ్డుపడుతుందని కాంగ్రెస్ మతిలేని మాటలు మాట్లాడుతుందని అసలు మీరు చేసిన కులగణన తప్పుల తడక దానిని తగాలబెట్టండి అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ పిలుపునిచ్చారని, దాన్ని మేము ఎలా సమర్ధిస్తాం అన్నారు. 61% బీఆర్ఎస్ ప్రభుత్వం లెక్కలు చెప్తే కాంగ్రెస్ లెక్కల ప్రకారం 56% చూపెట్టడం పై గడిచిన పదేళ్లలో బీసీ బిడ్డలు అంతరించిపోయారా, మీ దొంగ లెక్కలకు బీసీల రిజర్వేషన్ ను మైనారిటీలను దోచిపెడతాం అంటే మేము అంగీకరించాలా...? కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్ల సంక్షేమ నిధి ఏమైంది అని ప్రశ్నించారు. మొదటి బడ్జెట్ లో వారికీ మొండి చేయి చూపెట్టారన్నారు. కులానికో కార్పొరేషన్ పెట్టి సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ కార్పొరేషన్ ధ్వరా ఎంత మంది బీసీ బిడ్డలకు లబ్ధి చేకూర్చారో సమాధానం చెప్పాలన్నారు. రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఎంత మందికి అందించారని ప్రశ్నించారు. మండలానికో బీసీ గురుకులం అన్నారు. దేవుడు ఎరుగు ఉన్న గురుకులాలలో విద్యార్థులు కల్తీ ఆహారంతో ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం నిద్ర మత్తులో ఉందని మండిపడ్డారు. 6వేల కోట్ల ఫీ బకాయిల కారణంగా బీసీ బిడ్డలు ఇబ్బందులు పడుతు విద్యకు దూరం అయ్యే పరిస్థితి నేల్కొంటే ప్రభుత్వం ఎందుకు ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో ఎంత మంది బీసీలకు సముచిత న్యాయం ఎందుకు కల్పిస్తలేరని అన్నారు మంత్రివర్గంలో 42% బీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. నిన్న కాక మొన్న ప్రభుత్వం ప్రకటించిన ఆర్టిఐ కమిషనర్లు ఐదుగురులో ఒక్క బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వలేదంటే బీసీ లపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో బీసీ మేధావులు ఆలోచన చేయాలన్నారు. ఏ స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతుందో తెలంగాణ సమాజం, బీసీ బిడ్డలు అన్ని గమనిస్తున్నారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు ఏకం అయ్యి కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో కొత్తగా తేల్చింది ఏమి లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ డ్రామాతో ఒకదానికొకటి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి అన్నారు. మోటార్లు వెయ్యి కోట్లకు వచ్చేవి రెండు వేల కోట్లు పెట్టి ఎలా కొనుగోలు చేసారన్నారు. కాళేశ్వరం అవినీతిపై బీఆర్ఎస్ నాయకులను ఎందుకు జైలుకు పంపడం లేదని అన్నారు. ప్రజలకు నిజాలు కావాలని కమీషన్ల డ్రామాలు వద్దని దమ్ముంటే కాళేశ్వరం కేసును సీబీఐ కి అప్పగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ రాథోడ్ మాజీ ఎమ్మెల్యే, శ్రీకాంత్ కార్పొరేటర్, నిజామాబాదు బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, పవన్, ఆనంద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జి జి కాలేజ్ కు ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ కోసం 25 కుర్చీలను ఎగ్జిబిషన్ సొసైటీ ప్రెసిడెంట్ బంటు రాజేశ్వర్, సొసైటీ సభ్యులు అందించారు. ఎన్నో దశాబ్దాలుగా తెలంగాణలోనే ఉత్తమ విద్యసంస్థగా నిలుస్తున్న జిజి కళాశాలలోనే చదువుకున్న పూర్వ విద్యార్థులుగా కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలనే ప్రయత్నంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి కోరిక మేరకు ఒక్కో కుర్చీ రూ.2500ల చొప్పున 25 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలకు సహకారం అందించిన "ఎగ్జిబిషన్ సొసైటీ" వారికి ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగరత్నం, పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త డాక్టర్ దండు స్వామి, కంప్యూటర్స్ శాఖ అధిపతి కిరణ్ కుమార్ గౌడ్, వివేకానంద, ఐక్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ రాజేశ్, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయ భాస్కర్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మండల బీసీ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఢిల్లీలో జరిగే 5.6.7.బీసీ గర్జన 42% రిజర్వేషన్ కొరకై తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా జిల్లా బీసీ అధ్యక్షులు,బీసీ సంఘం నాయకులు హైదరాబాద్ నుండి ఢిల్లీ చేరుకోవడం జరిగింది.

# భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.%వి%వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆర్.ఐలు, సర్వేయర్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ డిచ్పల్లి నుంచి వీ.సీలో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓలు ప్రతిరోజు ఒక మండలాన్ని తప్పనిసరిగా సందర్శిస్తూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, ఆర్జీల సత్వర పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని పలువురు తహశీల్దార్ల పని తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులను 24 గంటల లోపు ఆర్డీఓల ఆమోదం కోసం పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ–సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ లో వచ్చిన భూభారతి అర్జీలను కూడా వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామాకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు అందిన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించేందుకు వీలుగా నోటీసులు రూపొందించుకుని అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకుని భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ను పరిశీలించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టు వరకు నీరు అందటం లేదని రైతుల అభ్యర్థన మేరకు చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించి పైప్ లైన్ లీకేజీ వలన చివరి ఆయకట్టు వరకునీరుఅందటంలేదనిసంబంధితఅధికారులకు,నిర్వాహకులకు పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు.వ్యవసాయానికి సాగు నీరు అవసరాలకొరకుమంజీరాలో చెక్ డ్యాం నిర్మించుకున్న సందర్భంగామంజీరాలోపుష్కలంగా నీరు ఉన్న కానీ పైపు లైను లీకేజీ వలన పంటలకు సాగు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి, కావున పైప్ లైన్ లీకేజీలు తొందరగా పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, అదేవిధంగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిజాంసాగర్ ఆయకట్టుపరిధిలోని పంటలు నీరు అందకఎండుతున్న సందర్భంగా రేపు నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసి పంటలను రక్షించాలి అని సి ఈ శ్రీనివాస్ ని ఆదేశించారు.రేపు ఉదయం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు సీఈ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, ఆయకట్టు రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం పెంపొందించాలి

## స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయ ప్రత్యాన్మయానికి కృషి చేస్తా

## జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల్లో దేశభక్తితో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో సేవా భావాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ సూచించారు. ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఖలీల్ వాడి లోని మోడ్రన్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వపు లక్షణాలు, సామాజిక స్పృహ అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే ఈ వ్యవస్థను నిర్వహించడంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు తన వంతు బాధ్యతగా ప్రత్యాన్మయ ఏర్పాట్లు కల్పిస్తానన్నారు. సెలవు దినాల్లో అయితే నాగారం లోని డైట్ కళాశాలలో గాని లేదా ఏ ఇతర సౌకర్యాలతో కూడిన విధంగా అవకాశం కల్పిస్తానన్నారు. ఈ విషయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ బాధ్యులతో సమావేశమై పలు అంశాలపై చర్చించి సమస్య పరిష్కార మార్గాలు పరిశీలిస్తానన్నారు. అంతేకాకుండా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తన వంతు బాధ్యతగా పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అయితే సౌకర్యాల కొరతతో నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ సహాయార్థం నవీపేట మాజీ సర్పంచ్, ఏ టీ ఎస్ కంప్యూటర్స్ అధినేత ఆసోల్ల శ్రీనివాస్ దాతగా ముందుకు వచ్చి సుమారు 30 పాఠశాలలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్స్ స్పాన్సర్ చేశారు. ఈ యూనిఫాంస్ ను డి ఈ వో చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దొడ్లే వెంకట రాములు, మిట్టపల్లి రాజు, సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు. సాయిబాబా, స్కౌట్ మాస్టర్లు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# వర్నిలో దొంగ ట్రాన్స్‌జెండర్ల ముఠా దౌర్జన్యం

## 100కు కాల్ చేసినా స్పందనలేని పోలీస్ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

వర్ని మండలంలోని వివిధ గ్రామాల్లో దొంగ ట్రాన్స్‌జెండర్ల ముఠా కలకలం సృష్టిస్తోంది. శుభకార్యాలు, గృహప్రవేశాలు, దుకాణాల ప్రారంభాలు వంటి సందర్భాల్లో ముందుగా సమాచారం సేకరించి, బాధితులపై భయభ్రాంతులు కలిగిస్తూ లక్షల్లో నగదు వసూలు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే వర్ని మండలం కోటయ్య క్యాంప్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్ల ముఠా ఒకరు ముందుగానే వచ్చి యజమానులపై ఒత్తిడి తీసుకొచ్చారు. "డబ్బులు ఇవ్వకపోతే మా టీమ్ వస్తుంది. సభలో నగ్నంగా ప్రవర్తిస్తాం" అంటూ బెదిరింపులకు దిగారు. చివరికి లిలిఆరు వేల రూపాయలు డిమాండ్‌లిలి చేసి, ఆన్‌లైన్‌ను మినహాయించి నేరుగా నగదు తీసుకొని వెళ్లిపోయారు. అంతే కాదు.. అసభ్యకరంగా మాట్లాడటం, చేతులతో వికృత హావభావాలు, బెదిరింపులు ఇవన్నీ కూడా బాధితులకు మానసికంగా తీవ్రంగా గాయపరిచాయి. బాధితుడు భయంతో లిలి100కు కాల్‌లిలి చేసినా, వర్ని పోలీసులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కేసు నమోదు అయ్యిందనిపించినా (కేస్ ఐడి: 20250001441668), ఒక కానిస్టేబుల్ కూడా సంఘటన స్థలానికి రాకపోవడం మండల ప్రజలను కలవరపాటుకు గురి చేసింది. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ ముఠాకు సమాచారం అందించే వ్యక్తులు మండలంలోనే ఉన్నారని అనుమానిస్తున్నారు. పోలీసులు వారి పాత్రపై నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ రక్షణ వ్యవస్థ తక్షణమే స్పందించకపోతే ప్రజల ఆస్తి, ఆత్మగౌరవం భద్రత ప్రమాదంలో పడుతుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. వసూళ్ల దౌర్జన్యం రోజురోజుకూ పెరుగుతుండటంపై మండలంలో లిలిఅవగాహన సభలులిలి, చట్టపరమైన చర్యలతో ముందడుగు వేయాలని ప్రజలు కోరుతున్నారు. పోలీస్ శాఖ, ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని ఈ దొంగ ముఠాకు చెక్ పెట్టాలని స్పష్టంగా చెబుతున్నారు.




# ఏఐసీసీ అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే ని ఢిల్లీలో మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి అభినందన లు, శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం

టైమ్స్ ఆఫ్ వార్త –బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు కురిపాటి మమతు యోగేశ్వర్ ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి, అందంగా అలంకరించి, ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భం గా కాలనీ మహిళలచే సామూహికంగా లలిత, విష్ణు, సహస్రనామ పారాయణము తో పాటుకుంకుమార్చన మహోత్సవం చేపట్టారు. అన్నప్రసాద వితరణ దాత కురిపాటి మమత యోగేశ్వర్ దంపతులకు ఆలయ కమిటీ తరఫున పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. వారిపై వారి కుటుంబ సభ్యులపై విశ్వపాలని జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా వేడుకున్నారు.సాయంత్రం పల్లకి సేవ, భజన చేపట్టి, భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పర్ లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-08-2025)12_times of varha main (13-2).qxd 8/6/2025 9:36 AM Page 6



# ఎస్సార్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళన

## కాలేజ్ విద్యార్థిని రక్షణ ప్రశ్నార్థకం

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సార్ కళాశాలలో లెక్చరర్ గణేష్ చేత అమ్మాయిలపై జరిగిన అసభ్య ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐపిఎస్యు సంయుక్తంగా కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించాయి. లెక్చరర్ స్థాయిలో ఉండి చదువు చెప్పాల్సిన వ్యక్తులు ఈ విధంగా కామాంధులుగా మారటం విచారకరం అన్నారు. ఇది కొత్త కేసు కాదని, గతంలో కూడా ఇదే కళాశాలలో ఇలాంటి లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు వచ్చాయని విద్యార్థి నాయకులు గుర్తు చేశారు. అప్పటి నుంచి బాధితుల భద్రత కోసం సంబంధిత అధికారుల చెంత పలు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, వ్యవస్థల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. ఫోక్సో చట్టం కింద లెక్చరర్ గణేష్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, తద్వారా భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ కళాశాలలో గతంలో కూడా లైంగిక వేధింపుల కేసులు నమోదవ్వడం, అయినా యాజమాన్యం వాటిని ఎదుర్కొనడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని వారు పేర్కొన్నారు. బాధిత విద్యార్థినికి న్యాయం కల్పించకుండా లైంగిక వేధింపులు




చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటే ఈ ఉద్యమం ఆగదని వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం, ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బొడ అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, అధ్యక్షురాలు దీపిక, నాయకులు కుషాల్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులు నిజామాబాద్ అభివృద్ధికి తోడ్పాటు..



**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తన నిధుల ద్వారా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. ఎంపీ నిధులతో నిజామాబాదు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను సమానంగా చేపట్టామని, రాజ్యసభ నిధులతో ఆదర్శ గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు నిర్వహించామని ఆయన తెలిపారు. మంగళవారం ఎడపల్లి, రెంజల్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో గంగమ్మ ఆలయ ప్రహరీగోడ, రజక సంఘం భవన నిర్మాణానికి, ధర్మారం గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ కు భూమి పూజలు చేశారు.రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో హనుమాన్ వ్యాయామశాల, ఎమ్మార్పీఎస్ భవనానికి ప్రహరీగోడ నిర్మాణాలకు భూమి పూజలు నిర్వహించారు. రెంజల్, దూపల్లి గ్రామాల్లో హనుమాన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ... ఎంపీ అరవింద్ ప్రోత్సాహంతో జిల్లాలో రైల్వే లైన్లు, ఆర్వోబీ వంటి అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎంపీ నిధులతో మరిన్ని పనులు చేపట్టనున్నామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, ఎడపల్లి, రెంజల్ మండలాల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, క్యాతంయోగేష్, నవీపేట్ మండల అధ్యక్షులు సరీన్, బోధన్ పట్టణ అధ్యక్షులు గోపి కిషన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కందికట్ల రామచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు సాయి వేణు, రెండు మండలాల కుల సంఘాల నాయకులు, బీజేపీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మీకోసం మేము సంస్థ ఆర్థిక సహాయం...

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

ఎడపల్లి మండలం, పోచారం గ్రామానికి చెందిన బాగేపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి చేపల వేట కోసం చెరువుకి వెళ్లి దురదృష్టవశాత్తు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మరణించారు.వారి కుటుంబం రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవనం సాగించేది.ఈవిషాదకరమైన విషయాన్ని పోచారం గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ కోలా ఇంద్రకరణ్, కుమార్, గుండ్ల గంగాధర్, సాయిలు, సతీష్ లు 'మీ కోసం మేము సేవా సంస్థ' దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమాచారానికి వెంటనే స్పందించిన సంస్థ, శ్రీనివాస్ అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది.ఈ సహాయ కార్యక్రమం పోచారం గ్రామ పెద్దలు,వారి కుల సంఘ పెద్దలు, మరియు మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య సమక్షంలో జరిగింది.ఈ విషాద సమయంలో శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచిన 'మీ కోసం మేము' సంస్థ మానవత్వానికి నిలువు టద్దంలా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామస్తులు సైతం తలా



ఇంత పోగేసి బాధిత కుటుంబానికి అందజేశారు.

# తెలంగాణ యూనివర్సిటీలో హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

## తెలంగాణ యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకుడు గౌతమ్




**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్పల్లి**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకుడు కే. గౌతం రాజ్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యూ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ లో చాలామంది విద్యార్థులకు దోమలు కుట్టడంతో ఎర్రటి దద్దుర్లు, ఎలర్జీ వస్తున్నాయని, దోమల బెడదను అరికట్టడానికి కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రెండు రోజులకు ఒకసారి స్ప్రే చేయాలని, హాస్టల్స్ చుట్టూ చెత్త పేరుకుపోవడం వలన అపరిశుభ్రంగా ఉందని వెంటనే క్లీన్ చేపియాలని, హాస్టల్ చుట్టూ మురుగునీటి పైపులు మూసుకోపోయాయని, మురుగునీరు లీకేజీ అయ్యి దుర్వాసన వస్తుందని వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు.అదేవిధంగా సెక్యూరిటీ గాడ్స్ కి టార్చ్ లైట్ లు లేకపోవడం వలన తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించలేక పోతున్నారని కావున సమర్థవంతమైన ఫోకస్ వచ్చే టార్చ్ లైట్లను అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకులు హుస్సేన్, ఆకాష్, భూమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్



**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్పల్లి**

దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ చేయూతనందిస్తున్న ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ సూచించారు. డిచ్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద రెడ్డి సహకారంతో సుమారు రెండున్నర లక్షల విలువైన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించారు.అనంతరం డి.ఈ.ఓ మాట్లాడుతూ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఉపాధ్యాయులకు సూచించారు. సైన్స్ టీచర్లతో ల్యాబ్ లో కొన్ని ప్రయోగాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా డి. సి.ఈ. బి సెక్రటరీ బి. సీతయ్య, డిచ్ పల్లి ఎం.ఈ.ఓ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ భూస సుదర్శన్, ఆర్మూర్ గంగాధర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సావిత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలి

## వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారపు సత్య నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు 50 సంవత్స రాలకు వృద్ధాప్య పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని, ప్రస్తుత పెన్షన్ దారులకు రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలని డిమాండ్



చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి వాలని కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించి భూమి లేని కుటుంబాలకు భూ పంపిణీ చేయాలనీ, పేద ప్రజలందరికీ నెలకు సరిపడా నిత్యావసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయాలన్నారు. 2023 ఎన్నికలలో వాగా నాల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తక్షణమే ఎన్ని కల హామీలను అమలు చేయాలని లేని పక్షంలో వ్యకాస ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహ సీల్దార్ కరుణాకర్రెడ, ఎంపీడీవో చుంచు శ్రీనివాస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో సీపీఐ చింతకాని మండల కార్యదర్శి దూసరిగోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, వ్యకాస జిల్లా ఉపాధ్య క్షుడు గోగుల ఆది నారాయణ, షేక్ దస్తగిరి, పెద్ద వెంకటి, అమరయ్య, రాజేష్, నక్కనబోయిన శ్రీను, ఎన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణి



**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**

బోధన్ పట్టణం నర్సాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి ఐడి కార్డులు పంపిణి చేశారు. పాఠశాల చైర్మన్ కుమార్తె శరణ్య పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు వీటిని అందజేశారు. పాఠ శాల అభివృద్ధి కోసం దాతలు ముందుకురావాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్,ఉపాధ్యాయులు అనిత పాల్గొన్నారు.

# నీటి శుద్ధి యంత్రం వితరణ



**టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్.**

సమాజ సేవా దృక్పతంలో భాగంగా తమ బ్యాంకు పరిధిలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐడిబిఐ బ్యాంకు హైదరాబాద్ రీజయన్ మేనేజర్ దేవునిపల్లి వెంకటేష్ అన్నారు. మాక్లూర్ మండలం గొట్టు ముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిజామాబాద్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం నీటి శుద్ధి యంత్రం వితరణ చేశారు.స్థానిక బ్యాంకు సిబ్బంది, ఉ పాధ్యా యులతో కలిసి యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల నుద్దేదించి మాట్లాడుతూ, పిల్లలకు మౌలిక వసతులు కల్పించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి చదివి భవిష్యత్ లో మంచి స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సేవా దృక్పతం కూడా అలవరుచు కున్నప్పుడే జీవిత విలువలు శాశ్వతంగా స్థిరత్వాన్ని సంపాది స్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ శంకర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రఘు పాల్గొన్నారు.

# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సమీక్ష సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశం సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్ సమక్షంలో నిర్వహించారు. తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు గురించి కార్యవర్గానికి వివరించారు. అనంతరం పలు కార్యక్రమాలకి సంబంధించి కార్యవర్గం పలు సుచనలు సలహాలు అందించారు. తమ సంస్థ సేవ కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జయదేవ్ వ్యాస్, ఉపాధ్యక్షులు సుజాత, సుర్యరాజ్, గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్, ఈ.సి మెంబర్స్ మద్ది గంగాధర్, యం.వి. సుజాత రెడ్డి, ఐలేని సంతోష్ రెడ్డి, పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఎస్సెస్సి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు ఆగస్టు 13 చివరి తేదీ...

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ ఎస్సెస్సి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 13లోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పేర్కొంది.ఇది చదువుకు దూరమైన విద్యార్థులకు మంచి అవకాశమని మండల కోఆర్డినేటర్ తెలిపారు.అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన మరింత కోసం ఎడపల్లి మండలంలోని కార్యాలయాన్ని 99592 65571 నంబరులో సంప్రదించవచ్చని ఆయన అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
06-08-2025


# తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని గ్రామపంచాయతీ పరిధిలోని దళితులకు మూడెకరాల భూమి పంపిణీ లో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని, ఫైర్వికార్లు కొంతమంది గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలోని 60 మంది నిరుపేద కుటుంబాలకు రావలసిన భూమిని కొద్ది మంది పేరుతో అక్రమంగా రెవిన్యూ రికార్డులు చేయించుకున్నారని, అట్టి భూమి సమిష్టిగా సేద్యం చేసుకోవడం కోసం ఒప్పందంతో ప్రభుత్వం చింతకాని గ్రామ దళితులకు 24 ఎకరాలు భూమి పంపిణీ చేసిందని, అట్టి భూమిని దళితుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొద్ది మంది అనుభవిస్తున్నారని న్యాయంగా మొత్తం దళిత కుటుంబాలకు ఆ భూమి పంపిణీ జరగాలని అందుకోసం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు . సంఘీభావంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందుల వెంకయ్య, జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం సందర్శించి వారి సమస్యలను పరిశీలించి వారి న్యాయమైన పోరాటానికి సంఘీభావం ప్రకటించినారు. అనంతరం మండల తాసిల్దార్ని సమస్య మీద కలిసినారు. ఈ ధర్నా చేస్తున్న దళితుల దగ్గరకు వచ్చి తాసిల్దార్ మీ సమస్యని ఉన్నత అధికారులకు విన్నవించామని వారి నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం మీ భూమి పంపిణీ జరుగుతుందని అంతవరకు ఇరువర్గాలు శాంతి భద్రతల సమస్య సృష్టించద్దని ఆ భూమి వారి పైకి ఇరువర్గాలు వెళ్లవద్దని చెప్పినారు. దళితులు మాకు భూమి వచ్చేంతవరకు నిరాహార దీక్ష చేస్తామని తమ దీక్షను కొనసాగిస్తున్నారు.

# ఫాగింగ్ చేయించడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై కలెక్టర్ ఆగ్రహం...





## కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై ఆరా...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. స్థానికంగా గల పల్లె దవాఖానాను,సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు.ముందుగా పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు, అవుట్ పేషంట్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన ఒకరికి డెంగ్యూ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో దోమల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల గురించి సమీక్షించిన సందర్భంగా, స్ప్రే, ఫాగింగ్ చేయించడం లేదని వెల్లడి కావడంతో గ్రామ కార్యదర్శి సురేష్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నెలన్నర రోజుల నుండి పదేపదే చెబుతున్నప్పటికీ, ఇంతవరకు స్ప్రే ఎందుకు చేయించలేదని నిలదీశారు. అక్కడినుండే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని జీ.పీలలో పక్కాగా ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపించి, నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే - డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో అలసత్వానికి తావు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇప్పటికే రూ. 30 కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ అవసరం అయిన వారికి రుణ వసతి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత ఇసుకను సమకూరుస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ లబ్దిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని లబ్దిదారుల జాబితా నుండి పేర్లను తొలగించాలని, వారి స్థానంలో అర్హత కలిగిన ఇతరులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ, ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతున్న విషయం ప్రజలందరికి తెలిసేలా కార్యాలయం వద్ద ఫ్లెక్సిని ఏర్పాటు చేయించాలని సూచించారు. కాగా,ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో ఎప్పుడు కూడా 11 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకోవడం జరుగుతోందని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాలికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు.ఈ వానాకాలం సీజన్ పంటకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలుగా ఎరువుల వాడకం పూర్తయ్యిందని, చివరిదైన మూడవ దఫా వినియోగం సజావుగా సాగుతోందని గుర్తు చేశారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని చింతకాని, కొదుమూరు, నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఏడిఏ మధిర విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.

# సీతంపేట గ్రామంలో గడియారల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించిన గోడ గడియారలను ఈరోజు సీతంపేట గ్రామంలో పంపిణి చేయడం జరిగింది.కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, జోనల్ ఇఛార్జ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మాజీ ఎంపీటీసీలు ఓర్సు వీరభద్రం, నారపోగు యాకోబు, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేగ్గళం పాండు రంగా చారి, దేవాదాయ కమిటీ మెంబెర్ షేక్ హుస్సేన్, కాటమనేని పుల్లయ్య,తోటకూరి నాగేశ్వరావు,రాగ వెంకట్రావు, మేడ ప్రసాద్, ఆవుల బాబు, రాగ రామయ్య, కంచర్ల పూర్ణ, బూర బ్రహ్మం, ఆవుల లింగయ్య,మార్కాపూడి వెంకటేశ్వర్లు , గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి విద్యుత్ సబ్-డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నారు.బోధన్ రూరల్, ఎడపల్లి, రెంజల్ మండలాల ప్రజలు తమ విద్యుత్ సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఎడపల్లి విద్యుత్ సబ్-డివిజన్ ఏడీఈ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఈనెల 7వ తేదీ, గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని 33 కేవీ సబ్‌స్టేషన్ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు ఈ వేదిక అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వేదికలో నిజామాబాద్ ఫోరం సభ్యులు మరియు టీజీ ఎన్‌పీడీసీఎల్ సభ్యులు పాల్గొని వినియోగదారుల సమస్యలను విననున్నారని, విద్యుత్ బిల్లులు, కనెక్షన్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలపై ఫిర్యాదులు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయా మండలాల ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయవచ్చన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కల గృహ సముదాయాలకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి కల గృహ సముదాయాలకు శంకుస్థాపన కార్యక్రమాలను విజయ వంతంగా మొదలుపెట్టిన నాగిలిగొండ గ్రామ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ కవిత గారు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి పంది మురళీ కృష్ణ మరియు ఇందిరమ్మ గృహాలబ్ధిదారులు మార్కపూడి వెంకటి,మామిళ్ళ వెంకటరత్నం ,అద్దంకి వెంకన్న ,చాట్ల శ్రీను , కర్ణ వెంకటి ,జెర్రిపోతుల ప్రసాద్ మొదలగువారు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినారు.

# నానో ద్రవ యూరియా పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది

## పెద్దబీరువల్లిలో రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై మంగళవారం రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ.సాధారణ యూరియా లో నత్రయని వినియోగ సామర్థ్యం 30% నుంచి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వలన 80 నుంచి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని నానో యూరియా మరియు నానో డిఏపి కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చని ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదాఅవుతుందని పేర్కొన్నారు.ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్ధవంతంగా తీరుస్తూ,ఆకులలో కిరణజన్య సంయోగ క్రియను పెంచుతుంది, వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది,ఉపయోగకరమైన పిలకలను మరియు శాఖలను పెంచుతుంది. పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచు తుంది. రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించ వచ్చు మరియు నిల్వ చేయవచ్చు. తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జానకంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు వేలంపాట...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 16న శనివారం అష్టమి, 23న శనివారం అమావాస్య సందర్భంగా జానకంపేటలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో,ఆలయం వద్ద పూజ సామాగ్రి, ప్రసాద విక్రయాల కోసం, అలాగే సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు నేడు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేణు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఈ వేలం పాట బుధవారం ఉదయం 10 గంటలకు జరుగు తుందని ఆయన చెప్పారు.వేలంలో పాల్గొనడానికి కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్మకాలకు రూ. 5,000 డిపాజిట్,లడ్డు, పులిహోర వంటి ప్రసాదాల అమ్మకానికి రూ. 5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, సైకిల్ స్టాండ్ నిర్వహణ కోసం వేలంలో పాల్గొనేవారు రూ.1,000 డిపాజిట్ చెల్లించాలని సూచించారు.వేలానికి హాజరై,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# వరి పంటలకు తెగుళ్ల ముప్పు...

## రైతులకు వ్యవసాయాధికారి సూచనలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అధిక ఉష్ణోగ్రతలు, తేమతో కూడిన వాతావరణం కారణంగా వరి పంటలకు తెగుళ్ల ముప్పు పెరిగిందని ఎడపల్లి మండల వ్యవసాయాధికారి సిద్దిరామేశ్వర్ తెలిపారు.శిలీంధ్రాలు, ఇతర తెగుళ్ల వ్యాప్తి చెందడానికి ఈ వాతావరణం అనుకూలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.వరి పొలాల్లో ఉల్లికోడు ఆశించినట్లు గమనిస్తే, ప్రతి ఎకరాకు 4కిలోల 0.6 జి ఫిప్రోనిల్ గుళికలను 20కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో చల్లుకోవాలని ఆయన సూచించారు.అలాగే, ఇటీవల నాట్లు వేసిన వరి పొలాల్లో కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు ప్రతి ఎకరాకు 4కిలోల క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 జి గుళికలను చల్లుకోవాలని మండల వ్యవసాయధికారి సిద్దిరామేశ్వర్ వివరించారు. పంటలను తెగుళ్ల నుంచి కాపాడటానికి సరైన నీటి పారుదల సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, ఒకవేళ తెగుళ్లు తీవ్రంగా ఉన్నప్పుడు, శిలీంధ్రనాశి నిలను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే పిచికారీ చేయాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

# 101 జంటలతో లక్ష తమలపాకుల మహా పూజ...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మారుతి మందిరంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో మంగళవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని లక్ష తమలపాకులతో 101 జంటలతో సామూహిక లక్ష తమల పాకుల మహా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్ శర్మ వేదమంత్రో చ్ఛారణల నడుమ పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ పాల్గొని తమలపాకులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు, ఆలయ ఛైర్మన్ గుండెడి శంకర్, పాలక మండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-08-2025)12_times of varha main (13-2).qxd 8/6/2025 9:36 AM Page 8



# కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భారీగా అవకతవకలు..

### కుటుంబ సభ్యుల ధనార్జన కోసమే గూడుపుఠాణి చేసిన తోడు దొంగలు -

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవకతవకలు జరిగాయని, నాటి ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయాల వల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగం అయిందని జస్టిస్ ఘోష్ కమిషన్ నిగ్గుతేలిచిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ నిర్మాణం కేవలం కేసీఆర్ నిర్ణయమే. ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి చాల స్పష్టంగా సుదీర్ఘమైన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రజలు అందరికి చాల స్పష్టంగా చెప్పడం జరిగిందని, కాళేశ్వరరావు కేవలం అవినీతి ప్రాజెక్ట్ కెసిఆర్ కుటుంబం కేవలం దోచుకుంది, దాచుకుంది అని మాత్రమే అనుకున్నాం. కానీ నిన్న ఆ సమావేశంలో జస్టిస్ ఘోష్ నివేదిక చూసాక, ఈ కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రజా ధనాన్నిదుర్వినియోగం చేసిన విధానం ప్రజా జవాబుదారిగా ఉండాల్సిన ముఖ్య మంత్రి, ఒక ట్రస్టీ గా ఉండాల్సిన ముఖ్య మంత్రి తన ఒంటెద్దు పోకడలతో నియంతృత్వ విధానాలతో నిర్లక్ష్య ధోరణితో ఎన్ని అవలక్షణాలు ఉన్నాయో అన్ని అవలక్షణాలని రాత్రి పూట డైనింగ్ టేబుల్ మీద కూర్చొని వారు తీసుకున్న నిర్ణయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసాడు. గత పాలకుడు కెసిఆర్ అని స్పష్టం అయింది. ఈ కూలి పోయిన కాళేశ్వర్ రావు ప్రాజెక్ట్ కి పూర్తి బాధ్యత తీసుకోవాల్సిందే కెసిఅరె, కెసిఆర్ అసెంబ్లీ కి వచ్చి బహిరంగంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రూ. 38,500 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, అంచనా వ్యయాన్నిఏకంగా రూ. లక్ష10 వేల 248 కోట్లకు పెంచారని, కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో తీసుకున్న రూ. 87,449.15 కోట్ల రుణాలు రాష్టానికి గుదిబండగా మారాయన్నారు. తెలంగాణ కు కాపలా కుక్కలా ఉంటా అని జనాన్ని నమ్మించి గుంట నక్కలా వేలకోట్లు దోచుకోవడం.. అక్రమ సంపాదన కోసం కాళేశ్వరం కట్టడం తో లక్షల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం.. ప్రజలను పాలించమని అధికారం ఇస్తే 10 ఏళ్లు మందేసుకోని ఫాం హౌస్ లో పడుకుని తాను తెలంగాణ ను బంగారు తెలంగాణ చేశా అని ప్రచారం చేసుకోవడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. మీది అసమర్థ పాలన అనే మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టిన్రు అని, మీకు బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉండడం వల్లే పదేండ్లలో మీరు ఎన్ని కుంభకోణాలు చేసినా.. మీవైపు సీబీఐ, ఈడీ కన్నెత్తి చూడలే.. రాష్ట్రానికి కేంద్రం పైసా ఇయ్యకున్నా మీరు మూతులు ముడుసుకొని కూసున్నరని, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి మిగులు రాష్ట్ర ఖజానాకు తెగులు పట్టించిన్రు అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కవిత బీసీ ధర్నాపెద్ద జోక్ పదేండ్లు ఆమెకు బీసీలు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం, బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. అమలు పోరాటంలో అందరూ కలిసి రావాలి బీసీ రిజర్వేషన్ల కోసం రాజకీయాలకతీతంగా పోరాడుదాం ముస్లింలను సాకుగా చూపి బీసీ బిల్లుని బీజేపీ అడ్డుకుంటోంది అన్నారు. కేంద్రం పై ఒత్తిడి పెంచేందుకు, కనువిప్పు కలిగేలా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నాం అన్నారు...

## సకల శ్రామిక వర్గాల నేత, రైతు బాంధవుడు కామ్రేడ్ బోడేపూడి.

### ఘనంగా 28వ వర్ధంతి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో సిపిఎం కార్యాలయంలో మంగళవారం కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు. 28వ వర్ధంతి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, మాట్లాడుతూ.ఈ బోడేపూడి నిరుపేద కుటుంబంలో పుట్టి చిరు ప్రాయంలోనే పాలేరు గా జీవితం ప్రారంభించి, బడిపంతులు గా జీవితం కొనసాగించారు. కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో ఎర్రజెండా చేత పట్టి కడవరకు ప్రజల గొంతుకై వినిపించిన నేత బోడేపూడి. వెంకటేశ్వరరావు అని అన్నారు. మధిర శాసనసభ్యులుగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శాసనసభ మార్క్సిస్టు పక్ష నేత గా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన ఆదర్శ కమ్యూనిస్టు రైతు బాంధవుడు,సకల శ్రామిక వర్గాల నేత బోడేపూడి అన్నారు. దోబ భద్రాచలం, దుగ్గి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సీతారాములు, విజయ, దుబా శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ కళావతి బాయి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ కళావతి బాయి, మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి నెల మొదటి మంగళవారం జరిగే ఆశ డే కార్యక్రమం లో పాల్గొన్న , ఆశ కార్యకర్తల కు పలు సూచనలు సలహాలు తెలియచేశారు. గ్రామాలలో ప్రతి రోజూ డ్రై డే గా పాటించాలి సీజనల్ వ్యాధుల దృష్ట్యా జనాల్లో పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి ప్రతి జ్వరం కేసు ను ఫాలో అప్ చేసుకుంటూ అవసరమైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కాన్పుల సంఖ్య పెంచాలని హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు ఖమ్మం జిల్లా ఆసుపత్రి నందు కాన్పు అయ్యేలా చూడాలి టీబీ మరియు లేప్రోసీ వ్యాధి పై అవగాహన, ఆరోగ్య కేంద్రం లో అందుబాటులో ఉన్న పరీక్షల గురించి అవగాహన కల్పించాలి రెసిడెన్షియల్ హాస్టల్స్ ను నెల కి ఒకసారి మెడికల్ ఆఫీసర్ చే విజిట్ చేయాలి ఈ కార్యక్రమంలో, డాక్టర్ స్రవంతి, హెల్త్ సూపర్వైజర్, స్వర్ణమార్తమ్మ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జయ నగర్ కాలనీ వరద నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం..

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి గోవింద్ హోటల్ చౌరస్తా నుండి జయ నగర్ కాలనీ వరకు డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తుందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జయ నగర్ కాలనీ కి వెళ్లి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఏ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ కి జల మండలి అధికారులకు వివరించామని వారు కూడా సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. ఇప్పుడు సమస్య ఉన్న గల్లీ కి డ్రైనేజీ లైన్ మంజూరై ఉంది కాబట్టి త్వరలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జీహెచ్ ఎం సి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉ ండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు...



## అమృత నగర్ తండా వాసులకి దుప్పట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ

### జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



సోమవారం కురిసిన భారీ వర్షాలకు బాలానగర్ జింకల వాడకు చెందిన అమృత నగర్ తండా వాసులు నిరాశ్రయులు లై కుటుంబాలతో సహా కేపీహెచ్ బి ఫోర్త్ ఫేజ్ కమిటీ హాల్ లో తలదాచుకున్నారు వారికి జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ దుప్పట్లు , పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కూకట్పల్లి నియోజకవర్గంలో వర్షం వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయము లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే వారికి తగు పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, 115 డివిజన్ ప్రెసిడెంట్ సలాది శంకర్, అంజి, పోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్ , కుమార్ , హుస్సేన్, సులోచన, తదితరులు పాల్గొన్నారు.. పులగం సుబ్బు, కృష్ణ , బాలు , జోతిబోస్ బిజెపి నాయకులు

## పూర్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

### కళాశాలలో అన్ని వసతులతో,పూలవనంలా మార్చిన

### ప్రిన్సిపాల్ సదానందం కు అభినందనలు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




ప్రభుత్వ బాల బాలికల జూనియర్ కళాశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ప్రిన్సిపల్స్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి నరసింహం రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ముఖ్య అతిథిగా పాల్గొనగా సమావేశానికి విచ్చేసిన మాజీ ప్రిన్సిపల్ లెక్చరర్స్ , ప్రస్తుతం పని చేయుచున్న లెక్చరర్స్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ బాల బాలికల జూనియర్ కళాశాలలో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కళాశాలల అభివృద్ధికి తాము చేసిన కృషిని వివరించారు నాటికి నేటికి విద్యా వ్యవస్థలో వచ్చిన సమూలమైన మార్పులను వారు వివరించారు . వారు కళాశాలలో పనిచేస్తున్న సమయంలో జరిగిన సంఘటనలను ఆనాటి విద్యార్థుల క్రమశిక్షణ , చదువు పట్ల వారు చూపిన శ్రద్ధ , ప్రస్తుతము వారు వివిధ రంగాలలో రాణించిన తీరుపై చర్చించారు. కళాశాల అభివృద్ధి పథంలో నడుపుతూ 550 మంది విద్యార్థులతో, కళాశాల లో అన్ని వసతులను ఏర్పాటు చేసి కళాశాలను పూలవనంలా మార్చిన కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నరసింహం రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, డాక్టర్ కోలాహలం రామ్ కిషోర్, డాక్టర్ రంగారెడ్డి , డాక్టర్ లక్ష్మణ్ రావ్, మంగపతిరావు, లక్ష్మి నర్సయ్య, శాంత సుగుణ , ప్రేమలత, కరుణ, చిరంజీవి ,వెంకట రెడ్డి , యేరే నారాయణ, వివి నాగేందర్, వంగ రామన్న, విజయ్ భాస్కర్, చొప్పరి శ్రీనివాస్, రాజ్ కుమార్ , సునీత, రవి పాల్గొన్నారు

## ఎన్‌హెచ్65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)..

దీనికి సంబంధించిన అలైన్‌మెంట్‌కు అ ప్రూవల్ ఇస్తామని కేంద్రమంత్రి గడ్కరీ హామీనిచ్చారు. హైదరాబాద్ %-% టు మన్నెగూడ ఈ రహదారికి సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న అంశాన్ని త్వర గా పూర్తి చేసి కాంట్రాక్టర్‌ను ఒప్పించి త్వరితగతిన ప నులు పూర్తిచేయడానికి సహకరించాలని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తి చే శారు. వేగంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు. ‘ ఇవే కాకుండా, సేతు బంధన్, సిఆర్‌ఐఎఫ్ నుంచి ప్రపోజల్స్ ఫర్ సాంక్షన్ కు మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేయగా వచ్చే వారం ప్ర పోజల్స్ పంపించి మంజూరు చేయించుకోవాలని గడ్కరీ మంత్రి కోమటిరెడ్డికి సూచించారు.

## అర్హత కలిగిన విద్యార్థులకు వెంటనే పీసీ, సీఎంపం లను ఇవ్వాలి..

### వారి డేటా ను, ఒరిజినల్ డిగ్రీ కోసం విశ్వ విద్యాలయం కు

### పంపాలి బి స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జేఎన్ టియూహెచ్ విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో వర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివి నరసింహారెడ్డి కి ప్రొవిజనలు సర్టిఫికెట్లు, కంసోలిడేటెడ్ మార్క్స్ మెమోలు పొందటానికి అర్హులైన విద్యార్థులకు వెంటనే ఆయా సర్టిఫికెట్లను ప్రింట్ చేసి విద్యార్థులు అప్లై చేయగానే విద్యార్థుల చేతికి ఇచ్చేలాగా కార్యచరణ రూపొందించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ జేఎన్టీయూ హైదరాబాదులోనీ ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఎగ్జామినేషన్ బ్రాంచ్ వ్యవస్థ ను పటిష్టం చేయాలని, విద్యార్థులకు వేగంగా సేవలు అందించే విధంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు చేయాలి అన్నారు. విద్యార్థికి బిటెక్ పూర్తి చేసు ఆయా సర్టిఫికెట్లకి అప్లై చేసిన తర్వాతనే ఆయా సర్టిఫికెట్లను ప్రింట్ చేసి వారం లేదా పది రోజుల తర్వాత ఆ విద్యార్థికి సర్టిఫికెట్లు అందుతున్నాయని అన్నారు, కొంతమంది విద్యార్థులకు తప్పనిసరి పరిస్థితుల్లోని జాబ్ అప్లికేషన్లోనూ గాని హైయర్ ఎడ్యుకేషన్ కోసం సర్టిఫికెట్లు తక్షణమే అవసరం ఉంటుంది కానీ ఆ సర్టిఫికెట్లు రావడానికి వారం నుంచి పది రోజులు సమయం పట్టడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు, కావున ఎప్పుడైతే విద్యార్థి అర్హత సాధిస్తారో వెంటనే సదరు విద్యార్థుల సర్టిఫికెట్స్ ప్రింట్ చేసి ఉంచి విద్యార్థులకు అవసరం ఉన్నపుడు తక్షణమే ఇచ్చే విధంగా ఎగ్జామినేషన్ బ్రాంచ్ వ్యవస్థను మెరుగుపరచడం వల్ల ఆయా డిపార్ట్మెంట్లలో బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు అర్హులు కాగానే వారి యొక్క సర్టిఫికెట్లను ప్రింట్ చేసి విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అప్లై చేసిన 24 గంటల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు వచ్చేలాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు దీనికి సానుకూలంగా స్పందించిన జేఎన్టీయూ ప్రిన్సిపల్ దీనిపైన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దిలీప్ సాగర్ జయరాం అర్జున్ సాయికుమార్ సిద్ధార్థ పాల్గొన్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-08-2025


# వరంగల్ జట్టుకు ట్రాన్స్కో, డిస్కం ఇంటర్ సర్కిల్ హాకీ ఛాంపియన్షిప్

### రన్నర్ అప్ గా నిజామాబాద్ జట్టు, మూడవ స్థానంలో కరీంనగర్





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కం ఇంటర్ సర్కిల్ హాకీ ఛాంపియన్షిప్ ను వరంగల్ జిల్లా జట్టు కైవసం చేసుకుంది. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో భాగంగా గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో విద్యుత్ సౌదా, వరంగల్, కరీంనగర్, నల్గొండ, నిజామాబాద్ జట్లు పాల్గొన్నాయి. అయితే మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ వర్సెస్ నిజామాబాద్ జట్లు తలపడ్డాయి. మ్యాచ్ ఆరంభానికి ముందే వర్షం కురవడంతో మ్యాచ్ ఆడేందుకు మైదానం అనుకూలించలేదు. దీంతో నిర్వాహకులు, నిర్ణేతల నిర్ణయం మేరకు ఇరుజట్లకు పెనాల్టీ షూట్ అవుట్ చేసేందుకు నిర్ణయించారు. ఈ పెనాల్టీ షూట్ అవుట్ లో నిజామాబాద్ జట్టు ఒక గోల్ చేయగా ప్రత్యర్థి జట్టైన వరంగల్ జట్టు 3 గోల్ ల ఆధిక్యంతో వరంగల్ జట్టు విజేతగా నిలిచింది. పోరాడి ఓడిన ఆతిథ్యమిచ్చిన నిజామాబాద్ జట్టు రన్నర్ అప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. అదేవిధంగా కరీంనగర్ జట్టు మూడవ స్థానాన్ని దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఈ రాపల్లి రవీందర్ గెలుపొందిన జట్లకు ట్రోఫీలు, మొమెంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఇ లు ఏ. రమేష్, విక్రమ్, ఏటోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఎడిఈ తోట రాజశేఖర్, ఏవో గంగారం, సురేష్ కుమార్, శంకర్ నాయక్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ. గోపి, ఉత్తమ్, దినేష్, కె ఎస్ ఆర్ మూర్తి, సీనయ్య, సతీష్, సుభాన్ పఠాన్, సత్యనారాయణ, హాకీ టోర్నమెంట్ కు స్వామి, శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, హరీష్, గంగాధర్ రెఫరీలుగా వ్యవహరించారు.

# రాజు కుటుంబానికి నష్టపరిహారం

### ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

గచ్చిబౌలి ఏరియా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ గా, గరుడ ఏజెన్సీ లో పనిచేసే సెక్యూరిటీ రాజు తను పనిచేసే సమయంలో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నీ అడ్డుకోవడం తో వారు అతనిపై తలపై ఇనుప రాడ్ తో దాడి చేసి చంపేయడం జరిగింది... గరుడ ఏజెన్సీ యాజమాన్యాన్ని రాజు కుటుంబ సభ్యుల నష్టపరిహారం కోరగా, గరుడ ఏజెన్సీ యాజమాన్యం దానిని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు.. ఈ విషయాన్ని స్థానిక కార్మికుల ద్వారా ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు, తమకు న్యాయం జరగాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిగా గరుడ ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్ రాజు కుటుంబానికి తగిన సాయం చేయాలని నిర్లక్ష్యం వహించద్దని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకుడు రవి విజ్ఞప్తి మేరకు రాజుకి యజమాన్యం తరపున నష్టపరిహారం(7,50,000) ఏడు లక్షల యాభై వేలు రూపాయలు... ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది... రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసుతో మానవత దృక్పథంతో మా కుటుంబానికి సహాయం చేసినందుకు రవికి వాళ్ళ బృందానికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్




**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధికి పునాది లాంటివారు, వారి విధుల్లో అలసత్వం వహిస్తూ గ్రామాభివృద్ధికి లో ఆటంకంగా మారుతున్నారు.మండల పరిధిలోని తూటి కుంట్ల, పంచాయతీ కార్యదర్శి బక్క సురేష్, ఆళ్లపాడు పంచాయతీ కార్యదర్శి మల్లాది శ్రీనివాసరావులను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మంగళవారం సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తూ, తప్పుడు అటెండెన్స్ చూపిస్తూ విధులకు హాజరు కాకపోవటంతో సస్పెం డ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజరై డిఎస్ఆర్ యాప్ లో సెల్ఫీ దిగి హాజరున నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే గ్రామ కార్యదర్శులు వారి మొబైల్లో డౌన్లోడ్ చేసుకున్న డిఆర్ఎస్ యాప్లో గ్రామ పంచాయతీ లో విధులు నిర్ణయిస్తున్నట్లు సెల్ఫీ దిగి సంతకాలు చేయాల్సి ఉంటుంది. కానీ వారికి వారే వారి మొబైల్ లో ఉన్న యాప్ లో సెల్ఫీ దిగి నకిలీ హాజరు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో విచారణ చేసి సస్పెండ్ చేశారు.

# ధర్మారంలో వృద్ధురాలి మెడలో పుస్తెల తాడు అపహరణ...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో ఒక దారుణమైన ఘటన చోటు చేసుకుంది. ఎడపల్లి సంత నుండి తిరిగి వస్తున్న వృద్ధ దంపతులను లక్ష్యంగా చేసుకొని గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వారి మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయారు.ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ధర్మారం గ్రామానికి చెందిన 62ఏళ్ల నీరడి సాయమ్మ, ఆమె భర్త పెద్ద అబ్బయ్యతో కలిసి ఎడపల్లి సంతకు వెళ్లారు. సంతలో సరుకులు కొనుక్కొని తిరిగి ఇంటికి చేరుకున్నాక, సాయమ్మ ఇంటి బయట తాళం తీస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.అదే సమయంలో మోటార్ సైకిల్పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఒక్కసారిగా ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును లాక్కొని పారి పోయారు.ఈ ఆకస్మిక దాడితో షాక్కి గురైన దంపతులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, నిందితుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఎస్సైరమ తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ముఖ గుర్తింపుతో సకాలంలో చేయూతను అందించాలి

### చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు

**వరంగల్,ఆగస్టు,టైమ్స్ ఆఫ్ వార్త:**





చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా సకాలంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం డిఆర్డిఏ ఆధ్వర్యంలో హనుమకొండ డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో ఎంపీడీవోలు, సెక్షన్ క్లర్కులకు, పంచాయతీ కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్లకు, బిల్ కలెక్టర్లకు చేయూత పెన్షన్ లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో పెన్షన్ పంపిణీ వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ల నమోదు తప్పనిసరి అన్నారు. అంతేకాకుండా మరణించిన పెన్షన్ దారులను వెంటనే ఆన్లైన్ నుండి తొలగించుటకు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జెడ్పి సీఈవో రామిరెడ్డి డిఆర్డిఓ కంసల్యదేవి డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు వెంకటరమణ శంకర్ నాయక్ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రేవతి, దాసు ఏపీఎంలు సారయ్య, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎంలు వద్దు..బ్యాలెట్ పేపరే బెస్ట్

(మొదటి పేజీ తరువాయి)..




బీహార్లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ మీద వస్తున్న అనుమానాలు, దాదాపు 65 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, అక్కడి రాజకీయ పార్టీలు చేస్తున్న ఆందోళనపై ఎన్నికల కమిషన్తో మాట్లాడామని అన్నారు. చనిపోయిన వారి ఓట్లు, వలస కార్మికులు, స్పందించని వారి ఓట్లను తీసేశామని కమిషన్ చెప్పిందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని ఓటరు జాబితా సవరణ చేయాలని తాము చెప్పామని పేర్కొన్నారు. అర్హుడైన ఒక్క వ్యక్తికి కూడా ఓటు పోవద్దని కమిషన్కు తాము స్పష్టం చేశామని అన్నారు. కారు గుర్తును పోలిన గుర్తులతో బిఆర్ఎస్కు జరుగుతున్న నష్టాన్ని వివరించి తక్షణమే వాటిని తొలగించాలని కోరినట్టు కెటిఆర్ తెలిపారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు స్థానంలో కారు గుర్తును పోలిన రోడ్ రోలర్ గుర్తు వల్ల అసలు ప్రచారమే చేయని ఇండిపెండెంట్ అభ్యర్థికి 27 వేల ఓట్లు వచ్చిన విషయాన్ని కమిషన్కు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆ ఎన్నికలో కేవలం 5 వేల ఓట్ల తేడాతో బిఆర్ఎస్ ఓడిపోయిందని, అందుకు రోడ్ రోలర్ గుర్తు కారణమని గణాంకాలతో వివరించామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో దాదాపు వంద కోట్ల ఓటర్లు మన దేశంలో ఉన్నారని కెటిఆర్ తెలిపారు. ఇలాంటి దేశంలో మిషన్లతో నష్టం జరుగుతుందని, తమ ఓటు అనుకున్న వ్యక్తికి పోవడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. అందుకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను పక్కనపెట్టి తిరిగి పేపర్ బ్యాలెట్ తీసుకోవాలని తమ పార్టీ తరపున కేంద్ర ఎన్నికల కమిషన్ను కోరామన్నారు.

### పార్టీలు ఇచ్చే అడ్డగోలు వాగ్దానాలపై ఇసిఐతో చర్చించాం

ఎన్నికల్లో పార్టీలు ఇచ్చే హామీలు,అడ్డగోలు వాగ్దానాలపై కూడా ఎన్నికల కమిషన్తో చర్చించామని కెటిఆర్ తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి 420 హామీలు ఇచ్చి, ఒక వేలంపాట లాగా నోటికొచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించిందని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎలా తప్పించుకుంటుందో ఎన్నికల సంఘానికి వివరించామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోకి కట్టుబడి ఉండకపోతే వారిని శిక్షించే బాధ్యత, అధికారం ఎన్నికల కమిషన్కు ఉందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా మోసం చేస్తే వారి సభ్యత్వాన్ని రద్దు చేసి, ఎన్నికల్లో పాల్గొనడానికి వీలు లేకుండా అనర్హత వేటు వేయాలని ఎన్నికల కమిషన్కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

# న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)..



ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు బదులు కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటి నుంచి డిజైన్లు, నిర్మాణంలో లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వరకు జరిగిన అవకతవకలన్నింటిపై కమిషన్ సమగ్రంగా విచారణ జరిపిందన్నారు. ఎవరెవరు తప్పులు చేశారో, అందుకు బాధ్యులెవరనే వివరాలను కూడా ఈ నివేదికలో వెల్లడించిందని చెప్పారు. మేమేం తప్పు చేయలేదనీ, మీ పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారని ప్రశ్నించారు. అప్పటి సీఎం కేసీఆర్, ఆనాడు మంత్రిగా ఉన్న హరీశ్రావును కూడా పీసీ ఘోష్ కమిషన్ విచారించిందని వివరించారు. వారిద్దరు స్వయంగా జ్యుడీషియల్ కమిషన్ ఎదుట హాజరయ్యారని తెలిపారు. ఇప్పుడు పార్టీ ఆఫీసులో పెడబొబ్బలు పెడుతున్న హరీశ్రావు, ఆరోజు కమిషన్ ముందు ఎందుకు ఈ వివరాలు చెప్పుకోలేదని అడిగారు. హరీశ్ అబద్ధపు సాక్ష్యాలు, బుకాయింపులన్నీ.. న్యాయవ్యవస్థ ముందు అబద్ధాలుగా తేలిపోయా యని అన్నారు. ఆయన చేసిన తప్పులన్నీ బయటపడ్డాయని చెప్పారు. ఇప్పుడు ఈ నివేదికపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే భయం వాళ్లను వెంటాడుతున్నదన్నారు. అందుకే.. పార్టీ ఆఫీసుకు వచ్చి ఏకంగా జ్యుడీషియల్ కమిషన్ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయబద్ధ కమిషన్కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లిందని చెప్పారు. ఇంకా ఎన్నిరోజులు ఇలా తెలంగాణ ప్రజల కండ్లుగప్పి, మభ్యపెడతారని వివరించారు. విచారణ కమిషన్ తేల్చిన విషయాలపైనా, ఇచ్చిన నివేదికపైన అసెంబ్లీలో చర్చిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై మా ప్రభుత్వానికి గౌరవముందని తెలిపారు. అందుకే అసెంబ్లీలో ఈ నివేదికను చర్చించేందుకు సిద్ధంగా ఉందనీ, కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు, అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఫామ్హౌజ్లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలని అన్నారు. అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకొని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలనీ, మీరు వేలకోట్ల అవినీతి చేస్తే ఒప్పు, మేం విచారణ చేసి నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా ? అని ప్రశ్నించారు. కమీషన్ల కక్కుర్తితో ప్రజలను, రైతులను పదేండ్లపాటు మోసం చేశారనీ, ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతు లు ఇస్తే దాచిపెట్టారని అన్నారు. నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజీల నిర్మాణం వద్దని చెబితే తొక్కిపెట్టి, బ్యారేజీలు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారా అని ప్రశ్నించారు. కుంగిపోయే ప్రాజెక్ట్ కట్టినందుకు సిగ్గుపడాల్సింది పోయి, హరీశ్రావు కొత్త నాటకమాడుతున్నారన్నా రు. అది తమ గొప్పతనం అని జనం చెవిలో పువ్వులు పెట్టే ప్రయత్నం చేశారని వివరించారు. నారాయణ పేట-కొడంగల్ ప్రాజెక్ట్కు ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో ఇచ్చారన్నారు. మా ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లు కూడా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్ట్కు ఇవ్వలేదనీ, ఇక్కడే కాదు ఎక్కడైనా పను లు జరగకుండా ఒక్క రూపాయి బిల్లు ఇవ్వకూడదని మా ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేశారన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999